2023, మే నెల సంచిక

# తమసోమా జ్యోతిర్గమయా...

.....చీకటి నుంచి వెలుగులోనికి

Monthly Magazine of Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital, Rekurthi, Karimnagar సంపుటి: 1 సంచిక: 5

Published by Lion Konda Venu Murthy pmjf, Chairman

Technical Support by Lion Galipelli Venkat, LC Karimnagar Manair

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం



### చైర్మెన్ గారి సందేశం

**ప్రియమైన మిత్రులారా**

మే మాసం పత్రికతో మీ ముందుకు వస్తున్నందుకు సంతోషంగా ఉంది.

ఈ మాసం తీవ్రమైన ఎండలు ఉంటాయి కనుక తక్కువ ఆపరేషన్స్ అవుతాయని ఊహించాను కానీ 444 ఆపరేషన్స్ నిర్వహించినందుకు సంతోషంగా ఉంది.

ఆలాగే ఈ మాసంలో పలు ఆసక్తి కలిగిన విషయాలు జరిగాయి అవి...

Cochinలో జరిగిన ఆల్ ఇండియా ఆ ప్తాలామిక్ కాన్ఫరెన్స్ ప్రకాష్ హెూల్లాతో కలిసి హాజరుకావడం అక్కడ హాస్పిటల్‌కు ఉపయోగపడే 2 పరికరాలు కొనడం జరిగింది, కమీషనర్ అఫ్ పోలీస్ శ్రీ L. సుబ్బారాయుడు గారు హాస్పిటల్ విజిట్ చేసి 3 స్పెషల్ రూమ్స్ ప్రారంభించడం జరిగింది, LC తారనాక సభ్యులు హాస్పిటల్ విజిట్ చేయడం జరిగింది, ఆదర్శ ఆటో మొబైల్స్ చైర్మన్ శ్రీ సత్యనారాయణ గౌడ్ గారు విజిట్ చేసి ఒక మారుతి వ్యాన్ డొనేట్ చేస్తామని మాట ఇవ్వడం జరిగింది, స్టాఫ్ మీటింగ్ నిర్వహించి పలు విషయాలు చర్చించడం జరిగింది, NCC క్యాంపు క్యాడెట్స్‌కు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది మరియు హనంకొండలో జరిగిన ఒక కార్యక్రమంలో నాకు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు ప్రధానం చేయడం జరిగింది.

జూన్ మాసంలో ఎక్కువ మందికి సేవలు అందాలని కోరుకుంటున్నాను.

మీ

**(లయన్ కొండా వేణు మూర్తి)**
చైర్మన్- లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్,
డా. భాస్కర్ మాధెకర్ ఉదార కంటి ఆసుపత్రి, రేకుర్తి.
Email: kvm5678@gmail.com
Mobile: 63097 20222

# ప్రత్యేక నేత్ర సేవలు మరియు నిపుణులైన డాక్టర్ల సందర్శన సమయాలు

గ్లకోమా, డయాబెటీస్ రెటినోపతి మరియు మెల్లకన్నులకు సంబంధించిన నిర్ధారణ మరియు చికిత్సల కొరకు ప్రత్యేక నిపుణులైన వైద్యులు ఈ కింద తెలిపిన రోజులలో మన లయన్స్ ఉదార కంటి ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారు.

## జూలైలో విజిటింగ్ డాక్టర్ల తేదీలు

| | |
|---|---|
| డయాబెటీస్ రెటీనా సేవలు | |
| గ్లకోమా సేవలు | 6 జూలై 23 |
| మెల్లకన్ను సేవలు | |

# నేత్రజ్యోతి

## .....కంటి చూపును బహుమతిగా ఇవ్వండి

మేము చేస్తున్న నేత్ర యజ్ఞంలో భాగంగా సేవా భావం కలిగిన మిత్రులందరిని భాగస్వామ్యం చేయాలనే తలంపుతో నేత్రజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు కేవలం రెండు వేల రూపాయలు చెల్లించినట్లయితే వారి పేరుమీద కానీ లేదా వారు సూచించిన వారి పేరు మీద కానీ ఒక నిరుపేదకు ఒక IOL సర్జరీ చేయడం జరుగుతుంది. ఇలా ఎంతమందికైనా రెండువేల చొప్పున ఇచ్చి పేదవారికి కంటి చూపును బహుమతిగా ఇవ్వండి. ఒక అంధుడికి చూపు ప్రసాదించడం కన్నా గొప్ప దానం ఇంకేముంటుంది.




మీయొక్క పుట్టినరోజు, పెళ్లిరోజు లేదా మీ పిల్లల పుట్టినరోజు సందర్భంగా మీరు రెండు వేలు విరాలమిచ్చి ఒక పేదవాడికి చూపును బహుమతిగా ఇవ్వండి.




మన లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మెన్ లయన్ కొండ వేణు మూర్తి గారు, కార్యదర్శి లయన్ ప్రకాష్ హెూల్ల మరియు డాక్టర్ విజయ్ దేశ్ ముఖ్ గార్లతో కలిసి కేరళలోని కొచ్చిలో జరిగిన ఆల్ ఇండియా 81వ ఆప్థాల్మిక్ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. నేత్ర వైద్య చికిత్సలో వస్తున్న నూతన ఆవిష్కరణలు, అధునాతన యంత్రములు, నూతన చికిత్సా విధానములు తెలుకోవడానికి ఈ వేదిక ఉపయోగపడుతుంది. రకరకాల ఆధునిక పరికరాలు పరిశీలించి నేత్ర వైద్య చికిత్సలో ఉపయోగపడే రెండు పరికరాలు సుమారు 75 లక్షలు వెచ్చించి కొనుగోలు చేయడం జరిగినది. ఈ పరికరాలు నేత్ర వైద్య చికిత్సలో ఎంతో ఉపయుక్తంగా ఉండడంతో పాటు ఆధునిక వైద్య విధానంలో మరొక మెట్టు పైకి వెళ్తుంది. ఈ సందర్భంగా ఛైర్మన్ లయన్ కొండా వేణు మూర్తి మాట్లాడుతూ డా. భాస్కర్ మాఢెకర్ లయన్స్ కంటి ఆసుపత్రి ఆధునిక వైద్యం అందించడంలో రాజీ పడకుండా ప్రజల కొరకు లక్షలాది రూపాయలు వెచ్చించడం జరుగుతుందన్నారు.






# నిరుపేదలకు నిరుపమాన సేవలు అందిస్తున్న రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రి

**- కరీంనగర్ సిపి యల్. సుబ్బరాయుడు, ఐపియస్**




రేకుర్తి కేంద్రంగా గత మూడున్నర దశాబ్దాలుగా నేత్ర చికిత్సలో అసమాన్య ఉచిత సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాఢెకర్ లయన్స్ కంటి ఆసుపత్రి అంకిత భావం కలిగిన యాజమాన్యాన్ని, నైపుణ్యం కలిగిన సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందించాలని కరీంనగర్ పోలీసు కమీషనర్ యల్. సుబ్బరాయుడు అన్నారు. ఈ సందర్భంగా రోగులకు నిర్మించిన ప్రత్యేక గదులను ప్రారంభించారు. ఈ రోజు రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రిని సందర్శించి, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాలను చూసి ఆనందం, ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల కన్న మిన్నగా పేదలకు ఉచిత కాటరాక్ట్ ఆపరేషన్లు చేయడం హర్షదాయకమన్నారు. వీటికి తోడుగా గ్లకోమా, స్క్వింట్ (మెల్ల కన్ను సవరణ) వైద్య చికిత్స సౌకర్యాలను కల్పించడంలో యాజమాన్యం చూపిన చొరవ ప్రశంసనీయమని తెలిపారు. ఇప్పటి వరకు 1.60 లక్షల కాటరాక్ట్ ఆపరేషన్లు నిర్వహించి నిరుపేదలకు నేత్రదానం చేయడం అసమాన్యమని అన్నారు. కరీంనగర్‌లోని









ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల్లో కలిపించని ఆధునిక వైద్య సదుపాయాలను, చికిత్స పద్ధతులను పాటిస్తూ అత్యాధునిక ఉపకరణాలతో కంటి ఆపరేషన్లు చేయడం ఆశ్చర్యంగా ఉందని తెలిపారు. ఆసుపత్రి నలుమూలల సందర్శించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. నెలకు సగటున 1200 వరకు కంటి ఆపరేషన్లు చేయడం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు చేయడం, గ్రామాల నుండి కటరాక్ట్ ఆపరేషన్లు చేసుకోవాలనుకునే వ్యక్తులను తమ బస్సులో తీసుకొని వచ్చి, ఆపరేషన్ తరువాత తిరిగి తమ గ్రామాల్లోకి ఉచితంగా చేర్చడం లాంటి అమూల్య సేవలు ఎవ్వరూ చేయలేరని, ఒక్క రేకుర్తి ఆసుపత్రికే అది సాధ్యమైందని కొనియాడారు.

కరీంనగర్ పోలీస్ పక్షాన ఎలాంటి సహాయం చేయడానికైన ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపి గారికి ఆసుపత్రి సౌకర్యాలను చైర్మన్ పిడిజి కొండా వేణుమూర్తి, వైస్-చైర్మన్ పిడిజి చిదుర సురేష్, కార్యదర్శి ప్రకాష్ హొల్లా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ట్రస్ట్ బోర్డు మెంబెర్ Dr. మురలీధర్ రావు, రెండవ ఉపగవర్నర్ సింహరాజు కోదండరాములు, పెద్ది విద్యాసాగర్, మెతుకు సత్యం, బొడ్ల కృష్ణ, , కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు గారు చికిత్స నిమిత్తం హాజరైన రోగులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.










తేదీ 16 మే 2023 రోజున ఆదర్శ ఆటోమొబైల్స్ సంస్థ చైర్మెన్ శ్రీ దీ సత్యనారాయణ గౌడ్ గారు మన ఆహ్వానం మేరకు కంటి ఆసుపత్రిని సందర్శించడం జరిగినది. ఆసుపత్రిలోని సదుపాయములు, నేత్ర వైద్య చికిత్స విధానం మొదలగు విషయములను వారికి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా వారిని పాఠశాలలలో నిర్వహించే నేత్ర వైద్య శిభిరాల నిర్వహణ కొరకు CSR స్కీమ్ కింద ఒక మారుతి వ్యాన్ ను విరాళమివ్వాలని కోరగా వెంటనే వారు సహృదయంతో స్పందించి విరాళమివ్వడానికి అంగీకరించారు.




మే 18వ తేదీ, 2023 రోజున ఆసుపత్రి సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగినది.
ఈ సమావేశములో సిబ్బందికి ఆసుపత్రి నిర్వహణపై సూచనలు ఇవ్వడం జరిగినది.











# NCC విద్యార్థులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం

నగరంలోని ప్రారమిత హెరిటేజ్ హైస్కూల్లో నిర్వహిస్తున్న NCC వార్షిక శిక్షణ శిబిరంలో పాల్గొన్న సుమారు 600 మంది NCC విద్యార్థులకు, స్థానిక కరీంనగర్ లయన్స్ ఐ హాస్పిటల్ రేకుర్తి వారిచే నేడు ఉచిత కంటి పరీక్షలను ప్రారంభించారు. అదేవిధంగా విద్యార్థులకు నేత్ర పరిరక్షణ, అవయవ దానము, నేత్రదానం, మొదలైన విషయాలపై అవగాహన కల్పించారు.

ఇట్టి కార్యక్రమంలో లయన్స్ నేత్ర ఆసుపత్రి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ గారు, కరీంనగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పెద్ది విద్యాసాగర్ గారు, లయన్ సింగమరాజుగారు, క్యాప్టెన్ డా. లయన్ మధుసూదన్ రెడ్డి గారు, నైన్ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ శ్రీ డానియల్ లోట్జెమ్ గారు, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్ మరియు ఎన్సీసీ ఆఫీసర్లు కిరణ్ జ్యోతి, భోగిని ప్రకాష్, జోష్న, వి రాజేష్, జ్యోతిలక్ష్మి, మ్యాగీ, సందీప్ కుమార్ మరియు ట్రైనింగ్ జేసివో బాలషన్ముగం తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా, లయన్స్ సేవలకు గుర్తింపుగా NCC కరీంనగర్ వారు ఒక ప్రశంసా పత్రాన్ని అందించారు.






9 (T) BN NCC, KARIMNAGAR

*Certificate of Appreciation*

TO

*Lions Club of Karimnagar.*

*Dr Bhaskar Madhekar Charitable Eye Hospital KNR.*

in appreciation of rendering valuable service
during the Annual Training Camp (ATC-I)
organized by 9 (T) BN NCC
from 20 May to 29 May 2023
at Paramita High School, Padmanagar, Karimnagar

9 TELANGANA BN NCC ★ KARIMNAGAR

Col. DANIEL LOTZIEM
9 (T) BN NCC KARIMNAGAR

Col
Commanding Officer
9 (T) Bn NCC, Karimnagar

*Unity & Discipline*
NATIONAL CADET CORPS



# కొండ వేణు మూర్తికి జీవన సాఫల్య పురస్కారం









తేదీ 28-5-2023, రోజున హన్మకొండలో లయన్స్ అంతర్జాతీయ సేవ సంస్థ నిర్వహించిన తెలంగాణ లెవెల్ కంటి ఆసుపత్రుల సమావేశంలో లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాదేకర్ కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తి గారికి కంటి ఆసుపత్రి ద్వార చేస్తున్న సేవలకు గాను జీవన సాపల్య పురస్కారం అందచేసారు.

ఇదే సమావేశంలో కోల అన్న రెడ్డి నేత్రదానం కార్యక్రమంలో విశేషమైన సేవ చేసినందుకు గాను అవార్డు ఇవ్వడం జరిగింది మరియు డాక్టర్ విజయ్ దేశముఖ్ అత్యధిక ఆపరేషన్లు నిర్వహించి నందుకు గాను అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ పురస్కారాలవల్ల మా బాధ్యత మరింత పెరిగిందని అవార్డు గ్రహీతలు తెలియచేసారు.

## లయన్స్ క్లబ్ మిత్రులకు ముఖ్య వినతి

మీరు ఎంతో శ్రమకోర్చి, మీ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి పేద ప్రజల కొరకు చేస్తున్న సేవ అభినందనీయం. మీయొక్క సేవకు తగిన ప్రాచుర్యం తేవాలనే తలంపుతోనే ఈ పత్రిక ప్రచురిస్తున్నాము.

కాబట్టి దయచేసి మీరు నిర్వహించే నేత్ర వైద్య శిభిరాల యొక్క సమాచారం, అనగా నేత్ర వైద్య శిభిరం ఎక్కడ నిర్వహించినది, పాల్గొన్న లయన్స్ అధికారులు, సభ్యులు మరియు ఇతర గ్రామ అధికారుల పేర్లతో పాటు ఎంత మందికి పరీక్షలు నిర్వహించారు మరియు శస్త్ర చికిత్స ఎంతమందికి చేయించారు, మొదలగు వివరాలు మరియు కనీసం రెండు ముఖ్యమైన ఫోటోలు మీ క్లబ్ బ్యానరు కనిపించేవిధంగా తీసుకొని మా ఈమెయిల్‌కు లేదా వాట్సప్ ద్వారా పంపించండి.

**Email: kvm5678@gmail.com**

**వాట్సప్ నంబరు: 63097 20222**

## Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital

## MAY PERFORMANCE

- Total OP saw: 2500
- Total outreach camps: No camps due to summer
- Total surgeries performed: 444
- Free surgeries: 23 (No camps this month only referred cases)
- Payment surgeries: 421
- Number of Retina OP: 23
- Number of OCTs: 23
- Number of injections given to retina patients: 2
- Number of Glaucoma patients: OP-38
- Number of OCTs 16
- Number of Glaucoma patients: OP-16
- Number of VFA: 11
- Number of lasers: 4
- Number of squints OP: 16

**Konda Venu Murthy**
Chairman

# కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాఢెకర్ ఉదార కంటి ఆసుపత్రి, రేకుర్తి

- మా హాస్పిటల్ గత 35 సంవత్సరాల నుండి కంటి సంరక్షణ మరియు కంటి శుక్లం సమస్యలను తగ్గించడంలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తోంది
- అన్ని ఫాకోఎమల్సిఫికేషన్ శస్త్ర చికిత్సలు కేవలం నామమాత్రపు రేటుతో అత్యాధునికమైన కంటి సంరక్షణను అందిస్తుంది.
- ప్రతి నెల క్రమం తప్పకుండా SICS శస్త్రచికిత్సలు చేస్తున్నాము
- వారానికి నాలుగుసార్లు ప్రజల వద్దకు వెళ్ళి క్యాంపులను నిర్వహిస్తున్నాము
- నేత్ర శిభిరాలలో మాత్రమే కాకుండా వారానికి 2 రోజులు ఉచిత వాక్ ఇన్ శస్త్రచికిత్సలు చేస్తున్నాము.
- డయాబెటీస్ రెటీనోపతి, గ్లకోమ మరియు మెల్లకన్ను సమస్యలకు మేము చికిత్స చేస్తున్నాము.
- ఇన్ పేషెంట్లకు సరిపడా మొత్తం 100 పడకలు అందుబాటులో ఉన్నాయి
- మొత్తం ఆపరేషన్ థియేటర్లు 8 మరియు 9 OT టేబుల్స్ అందుబాటులో ఉన్నాయి
- మొత్తం వైద్యులు 6
- మొత్తం సిబ్బంది 55
- ISO 9001 సర్టిఫికెట్ పొందడం జరిగినది
- ISO 9001 గ్రీన్ సర్టిఫికేట్ పొందడం జరిగినది
- రోగులను రవాణా చేయడానికి 2 బస్సులు ఉన్నాయి
- ఆసుపత్రి 3 ఎకరాల్లో విస్తరించి ఉంది
- ఆసుపత్రికి ఇచ్చే విరాళాలు ఇన్‌కమ్‌టాక్స్ 80G నుండి మినహాయించబడ్డాయి

# కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాడేకర్ చారిటేబుల్
# కంటి ఆసుపత్రి వైద్య ప్రముఖులు మరియు సర్జన్ డాక్టర్




**హాస్పిటల్ చైర్మన్‌గారికి ISO సర్టిఫికేట్ ప్రదానం చేస్తున్న ప్రతినిధి శివయ్య**

## Do's - చేయవలసినవి

1. Follow medicine as advised by the Doctor.
డాక్టర్ సూచించిన విధంగా మందులు వాడవలెను.

2. Bring all the prescribed medicines and discharge card every time you come to Hospital.
మీకు ఇచ్చిన చీటీని మరియు డిశ్చార్జ్ కార్డును ఆసుపత్రికి వచ్చిన ప్రతిసారి తీసుకొని రావలెను.

3. Wash your hands properly and instill one drop of the prescribed medicine.
చేతులు శుభ్రంగా కడిగి, రోగికి వ్రాసి ఇచ్చిన కంటి చుక్కల మందును ఒక చుక్క మాత్రమే కంటిలో వేయండి.

4. Give a gap of 10-15 minutes between two different eye drops.
రెండు రకాల చుక్కల మందుల మధ్యన కనీసం 10-15 నిమిషాల వ్యవధి ఇవ్వండి.

5. Use goggles to avoid discomfort from glare and dust for one month.
కాంతి లేదా వెలుతురు నుండి, దుమ్ము నుండి కంటిని కాపాడడానికి నల్ల అద్దాలు ఒక నెలవరకు వాడండి.

6. You can take your normal diet.
మీరు ఎప్పటిలాగానే రోజు తినే ఆహారం తీసుకోవచ్చు.

7. You can watch TV/Read/Write
మీరు టీవీ చూడడం, చదవడం వ్రాయడం చేయవచ్చు.

8. You can brush and shave. Take care to avoid entry of water into eyes.
మీ కంటి లోనికి నీరు పోకుండా షేవింగ్ చేసుకోవడం, పళ్ళు తోముకోవడం చేయవచ్చు.

## Don'ts - చేయకూడనివి

1. Do not discontinue medication for any reason.
ఏ కారణం చేత నైనా కంటి చుక్కల మందు కాని మాత్రలు కాని వేసుకోవడం ఆపకూడదు.

2. Do not rub your eyes. Do not touch the eye with anything like hand kerchief, cloth or tissue paper.
మీ కంటిని రుద్దటం, కళ్ళు తుడవడానికి చేతి రుమాలు, బట్ట, టిష్యూ పేపర్ లాంటివి వాడటం చేయకూడదు.

3. Do not neglect any general acute infections like Cold, Cough. Consult your doctor immediately.
జలుబు, దగ్గు, మొదలగు తీవ్రమైన అంటూ వ్యాధులు ఉన్నట్లయితే మీ డాక్టరు వద్దకు వెళ్లడంలో అశ్రద్ధ చేయకండి.

4. Do not lift heavy things in the first week after Surgery.
కంటి ఆపరేషన్ అయిన తర్వాత మొదటి వారంలో ఎలాంటి బరువులు ఎత్తకూడదు.

5. Do not take head bath for 2 weeks. Do not splash water to wash your eyes for two weeks.
కంటి ఆపరేషన్ అయిన తర్వాత రెండు వారాల పాటు తల స్నానం చేయకూడదు. కళ్లలోకి నీరు పోకుండా చూసుకోవాలి.

6. Avoid chewing tobacco / Betelnuts etc., Smoking & Drinking Alcohol for one month.
ఒక నెల వరకు పొగాకు, జర్దా మరియు వాటి ఉత్పత్తులు, వక్కలు నమలడం, పొగ త్రాగడం, మద్యపానం లాంటివి చేయకూడదు.

7. Do not put the eye drops in the other eye prescribed for the operated eye.
ఆపరేషన్ చేసిన కంటి కొరకు వ్రాసిన చుక్కల మందు ఆపరేషన్ చేయని కంట్లో వేయకూడదు.


LIONS CLUB OF KARIMNAGAR
MADHEKAR CHARITABLE
Karimnagar